## బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంట్ కష్టాలు లేవు..



వెంకటాపురం (నూగూరు), నవంబర్ 24 : బీఆర్ఎస్ ప్రభుత్వం అచ్చినంక రైతులకు, ప్రజలకు కరెంట్ కష్టాలు లేవు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో రైతులు, ప్రజలు ఎన్నో బాధలు పడ్డరు. రాత్రిపూట కరెంట్ కోసం పొలాల కాడ ఎదురు చూసేది. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేత్తే మళ్ల తెలంగాణ చీకటైతది. కేసీఆర్ ప్రభుత్వంలోనే 24 గంటలు కరెంట్ వస్తుంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా అందరికీ కోతలు లేని నాణ్యమైన కరెంట్ వస్తుంది. ప్రజలు మంచి ఎవరు చేస్తున్నరు, చెడు ఎవరు చేస్తున్నరు అనేది ఆలోచన చేయాలె.

**- జాగర శాంతమూర్తి యాదవ్, వెంకటాపురం (నూగూరు)**

## కటిక చీకట్లు మొదలైతయ్..



గోవిందరావుపేట, నవంబర్ 24 : తెలంగాణ వచ్చినంక కరెంట్ కష్టాలు తప్పినయ్. సాగుకు ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల కరెంట్ ఉచితంగా ఇస్తుండు. కాంగ్రెస్ వాళ్లు పంటల సాగుకు 3 గంటల కరెంట్ సరిపోతుందని చెబుతున్నరు. వాళ్లకు ఏమైనా వ్యవసాయం మీద అవగాహన ఉందా? 3 గంటల కరెంట్‌తో ఒక ఎకరం పొలం పారించేందుకు సుమారు మూడు రోజులు పడుతుంది. ఆ కరెంట్‌తో మా పొలాలు పారేది ఎప్పుడు? పంట పండించేది ఎప్పుడు? మేము బాగుపడేది ఎప్పుడు? సీఎం కేసీఆర్ సారు ఇస్తున్న కరెంట్‌తో మేము సంతోషంగా పంటపండిస్తున్నం. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోసపోము.

**- సూరినేని రామచంద్రయ్య, రైతు, గోవిందరావుపేట.**





ఏటూరునాగారం : సభకు తరలుతున్న నాయకులు, కార్యకర్తలు



తాడ్వాయి : కేసీఆర్ సభకు తరలుతున్న దామరవాయి నాయకులు



వెంకటాపూర్ : ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# నాగజ్యోతి గెలుపు ఖాయం

- **మండల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు**
- **కాకులమర్రితో కలిసి వాహనాల ర్యాలీ ప్రారంభం**
- **సీఎం సభకు భారీగా తరలిన ప్రజలు**
- **మిన్నంటిన జై కేసీఆర్.. జై జ్యోతక్క నినాదాలు**
- **గులాబీమయమైన ములుగు జిల్లా కేంద్రం**

గోవిందరావుపేట, నవంబర్ 24 : బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమైందని మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు అన్నారు. ములుగులో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న కార్యకర్తల వాహనాల ర్యాలీని గోవిందరావుపేటలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావుతో కలిసి సమ్మారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుంచి పలు వాహనాల్లో సుమారు 10 వేల మంది కార్యకర్తలు, అభిమానులను తరలించామన్నారు. సీఎం సభకు వచ్చిన జనంతో నాగజ్యోతి గెలుపు ఖాయమైందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హరిబాబు, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సాయికుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారం నుంచి..**

ఏటూరునాగారం : ములుగులో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు ఏటూరునాగారం మండలం నుంచి వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలం నుంచి జన సమీకరణ చేపట్టేందుకు రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు రెండు రోజులుగా కసరత్తు చేశారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు వెళ్లేలా స్థానిక నాయకులు, కార్యకర్తలు చర్యలు తీసుకున్నారు. సభకు వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా వాహనాలకు ఇన్‌చార్జిలను నియమించారు. మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కోనేరు నగేశ్, ఖాజాపాషా, కాకులమర్రి ప్రదీప్‌రావు, కూనూరు మహేశ్, వలీబాబా, సప్పిడి రాంనర్సయ్య, మాదిరి రామయ్య, కాళ్ల రామకృష్ణ, గారె ఆనంద్, అల్లి శ్రీనివాస్, కుర్మ శ్రీనివాస్, దన్నపునేని కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, దొడ్డ కృష్ణ, పెండ్యాల సంతోష్, కన్నెబోయిన రాజు, గుండెల శ్రీనివాస్, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, బాస పుల్లయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

**తాడ్వాయి నుంచి..**

తాడ్వాయి : ములుగులో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుంచి కార్యకర్తలు, ప్రజలు జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ పలు వాహనాల్లో వేలాదిగా తరలారు.

**వెంకటాపూర్ నుంచి..**

వెంకటాపూర్ : జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి భారీగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివెళ్లారు. పార్టీ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమదేవీఅశోక్, ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, సీనియర్ నాయకులు సూర్యనేని మురళీధర్‌రావు, మల్క రమేశ్, పోరిక హర్జినాయక్, ఆకిరెడ్డి రామ్మోహన్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, సర్పంచ్‌లు మెడబోయిన అశోక్, మండల సుచరితాశ్రీధర్‌రెడ్డి, మేకల మహేందర్, డోలి రజితాశ్రీనివాస్, జగన్మోహన్‌రావు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభకు హాజరయ్యారు.

**కన్నాయిగూడెం నుంచి..**

కన్నాయిగూడెం : మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ములుగులో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలి వెళ్లారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గోవిందరావుపేట : వాహనాలకు జెండా ఊపి ప్రారంభిస్తున్న సమ్మారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు



కారు డిక్కీలో తనిఖీ చేస్తున్న పోలీసులు

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

ఏటూరునాగారం, నవంబర్ 24 : మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో శుక్రవారం వాహనాల్లో ఉన్న బ్యాగులు, సూట్ కేసులు, ఇతర లగేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల నంబర్లను నోట్ చేసుకున్నారు. ఏటూరునాగారం వైపు వచ్చే వాటితో పాటు మణుగూరు నుంచి వచ్చే వాహనాలను కూడా తనిఖీ చేశారు. తనిఖీల్లో సివిల్, సీఆర్‌పీఎఫ్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రిలో గులాబీ జెండా ఎగరాలి

- **ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా**
- **బీఆర్ఎస్ భద్రాచలం అభ్యర్థి తెల్లం**
- **రోడ్ షోకు అపూర్వ స్పందన**

దుమ్ముగూడెం, నవంబర్ 24 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండలంలోని రామచంద్రునిపేట, కొత్తపల్లి, మారాయిగూడెం, బొజ్జికుప్ప, పత్తిపాక, లచ్చిగూడెం, రేగుబల్లి, చెరుపల్లి గ్రామాల్లో ఆయన రోడ్‌షో నిర్వహించారు. తొలుత మారాయిగూడెంలో మహిళలు ఆయనకు ఎదురేగి తిలకం దిద్ది, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారానికి వచ్చిన తెల్లంకు అన్ని గ్రామాల్లో అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా తెల్లం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. స్థానిక మండలవాసినని, తనను గెలిపిస్తే భద్రాచలం ప్రాంతంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, వంతెనలు, రహదారులతో పాటు బీటీ, సీసీ రోడ్లు పూర్తిచేసి రవాణా సౌకర్యం మెరుగుపర్చినట్లు తెలిపారు. మళ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని తెల్లం కోరారు. ఏజెన్సీలో పోడు పట్టాలు ఇచ్చి, రైతుబంధు పంపిణీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రచారాన్ని అడుగడుగునా కోలాటాలు, నృత్యాలు, డప్పు చప్పుళ్లతో ఉత్సాహంగా నిర్వహించారు. ప్రచారంలో ఆయన వెంట ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, మండల కార్యదర్శి కణితి రాముడు, ఉపాధ్యక్షుడు కామేశ్, అపకా వీర్రాజు, వాసు రాజు, ముర్రం వీరభద్రం, దామెర్ల శ్రీనివాసరావు, జానీ పాషా, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



చెరుపల్లిలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న అభ్యర్థి తెల్లం వెంకట్రావు



తెల్లంకు తిలకం దిద్దుతున్న మారాయిగూడెం మహిళలు